# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 2 జనవరి 2026 | ■ 11 పేజీలు





## 200 మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులు

■ బాధితులకు అందజేసిన ఎస్పీ అఖిల్ మహాజన్ ■ రికవరీ చేసిన ఫోన్‌ల విలువ రూ.39 లక్షలు




# రైతుభరోసాపై ఆశలు

## యాసంగి సాగు మొదలు

■ జోరందుకున్న యాసంగి సాగు..
■ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపు
■ సాగుకు పెరుగుతున్న పెట్టుబడులు
■ ఇక నుంచి సాగులో ఉన్న భూములకేనా
■ సాగుకు యోగ్యం కాని భూములకు నో..
■ అసెంబ్లీ శీతాకాల సమావేశాల నేపథ్యంలో రైతుభరోసాపై కీలక ప్రకటన చేయనున్న ప్రభుత్వం

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

యాసంగి సీజన్ ఆరంభం కావడంతో రైతు భరోసా కింద ప్రభుత్వం అందజేసే పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. అతివృష్టి దెబ్బకు వానాకాలం పంటను కోల్పోయి కన్నీటి పర్యం తమైన అన్నదాతలు ఇపుప్పడు కోటి ఆశలతో యాసంగి సాగుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే నారుమళ్లు పోసి దుక్కులు దున్ని నాట్లకు ఉపక్రమించారు. కానీ పెట్టుబడి (రైతు భరోసా) కోసం రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తు న్నారు. జిల్లాలో యాసంగి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నా ప్రభుత్వం నుంచి అందాల్సిన పెట్టుబడి సాయం మాత్రం ఇంకా అందలేదు. విత్తనాలు, ఎరువులు, దుక్కి చేసేందుకు, కూలీల ఖర్చు కోసం ఈ సాయం ఎంతో ఆసరాగా ఉంటుందని భావించిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసాను సంక్రాంతికి అందించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.



■ పాత సంవత్సరానికి వీడ్కోలు ■ న్యూఇయర్‌కు యువత స్వాగతం..
■ నూతన ఆలోచనలతో ముందుకు ■ ఆనందోత్సవాల్లో మునిగితేలిన యువత
■ ఉమ్మడి జిల్లా కలెక్టర్లను కలిసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..

కేక్ కటింగ్‌లు, టపాసుల మోతలు, నృత్యాలతో జిలాల్లో బుధవారం అర్ధరాత్రి వరకు నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. గురువారం జనమంతా 2025కు వీడ్కోలు చెప్పుతూ 2026 సంవత్సరానికి స్వాగతాన్ని ఘనంగా పలికారు. ఆలయాలను సందర్శించి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు మహిళలు, యువతులు హ్యాపీ న్యూఇయర్‌ను తెలిపే రంగురంగుల రంగవల్లులను వేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు పలువురు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలు ఆలయాలు కిటకిటలాడాయి. వందలాది మంది భక్తులు కుటుంబసమేతంగా రుద్రేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సామూహిక రుద్రాభిషేకాల్లో పాల్గొన్నారు. మహిళలు ఇళ్ల ఎదుట తీరొక్క ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## వేటుపడింది

■ రిమ్స్ డాక్టర్,సిబ్బందిపై కొరడా
■ ఆస్పత్రిలో బాలింత, శిశువు మృతి ఘటనపై చర్యలు..
■ కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపిన రిమ్స్ డైరెక్టర్
■ ఏఎన్ఎం సస్పెన్షన్.. ముగ్గురు స్టాఫ్ నర్సులకు డిప్యూటేషన్
■ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్
■ గతేడాది ప్రసూతి విభాగంలో ఆరుగురు బాలింతల మృతి
■ వైద్యుల తీరుపై విమర్శలు..







■ రూ.10.30 కోట్ల మద్యం విక్రయాలు
■ చికెన్, మటన్‌దీ అదే దారి..
■ న్యూఇయర్‌లో సరికొత్త రికార్డు
■ ఉమ్మడి జిల్లాలో ఆబ్కారీ ఖజానాకు కాసులు కురిపించిన డిసెంబర్ 31
■ గతేడాది కంటే పెరిగిన విక్రయాలు

కొత్త సంవత్సర ఆహ్వాన వేళ.. ఆబ్కారీ శాఖ పంట పండింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డిసెంబర్ 31 ఉదయం మొదలు... 2026 కొత్త సంవత్సరం జనవరి ఒకటో తేదీ ఎంట్రీ అయ్యే సమయానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.10 కోట్ల 30లక్షల 70వేల విక్రయాలు జరిగాయి. ఆదిలాబాద్ జిల్లాలో రూ.2కోట్ల 6లక్షల 23వేల 267.55, ఆసిఫాబాద్ రూ.13లక్షల 68వేల 23.82, కాగజ్‌నగర్ కోటి 14లక్షల 55వేల 926.65, నిర్మల్ రూ.3కోట్ల 88లక్షల 29వేల 938.53, ఇచ్చోడలో రూ.1కోటి 42వేల 670.97, ఉట్నూర్‌లో రూ.21లక్షల 60 వేల 557.17, భైంసాలో కోటి 76 లక్షల 69 వేల 557.17 చొప్పున మద్యం విక్రయాలు జరిగాయి.



## చైనా మాంజా నివారణకు ప్రత్యేక చర్యలు

■ ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
■ జిల్లాలో ఇప్పటి వరకు మూడు కేసులు
■ కుమ్రంభీం జిల్లా ఎస్పీ నితికా పంత్..

## బోథ్ మార్కెట్ యార్డులో ఉద్రిక్తత

■ సోయా కొనుగోలు చేయాలంటూ అధికారుల నిర్బంధం




# 200 మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులు

■ 39 లక్షల విలువచేసే 200 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత

■ మొబైల్ ఫోన్ పోతే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి ■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్‌లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్‌సైట్‌లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 40 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 200 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తంలో రాబట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 200 మొబైల్ ఫోన్లు (దాదాపు 39.1 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. నూతన సంవత్సరం సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1500 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. అడ్మిన్ ఏఎస్పీ మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ గోపి కృష్ణ, రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్, నవనీత్ పాల్గొన్నారు.




# ఘనంగా శౌర్య దివస్ విజయోత్సవ వేడుకలు

**నార్నూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాలలోని ముల్లంగి, కొత్తపల్లి హెచ్, తాడిహత్నూర్, దుప్పాపూర్, లోకరికే, ధాబా, మారేగావ్, గుండాల, బుద్ధగూడా, మేడిగూడతోపాటు దళిత వాడల్లో గురువారం శౌర్య దివస్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీమా కోరేగావ్ యుద్ధంలో పీష్వాలపై వీరోచితంగా పోరాడి అసువులు బాసిన మహార్‌వీరులకు శ్రద్ధాంజలి ఘటించి సౌర్యసూస్థాపానికి నివాళి అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా



మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 1818 జనవరి 1న భీమా కోరేగావ్ గ్రామంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో కేవలం 500 మంది మహార్ సైనికులు 28 వేల మంది పీష్వా సైన్యాన్ని ఓడించారన్నారు. ఈ ఘటనలు 22 మంది మహార్ సైనికులు వీరమరణం పొందారు. పీష్వా, మహార్‌ల మధ్య జరిగిన యుద్ధంలో విజయం సాధించినందున అప్పటినుంచి జనవరి 1న శౌర్య దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ యుద్ధంలో మ ృతి చెందిన సైనికులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, మాజీ జెడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, కేశవ్, విట్టల్, సునీల్, మొబైల్, దయానంద్, యువకులు, మహిళలు ఉన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ


**కాగజ్‌నగర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగారు. కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్‌తో కలిసి పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తా, రాజీవ్ గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, భట్టుపల్లి చౌరస్తా వంటి కీలక ప్రాంతాల్లో తనిఖీలను ఆమె పర్యవేక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పోలీసు అధికారులకు సూచించారు. కాగజ్‌నగర్ వీధుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షిస్తూనే, అర్ధరాత్రి తన టీమ్‌ను సడన్ సర్ప్రైజ్‌తో ఎస్పీ నితికా పంత్ ఆశ్చర్యపరిచారు. రోడ్డుపైనే కేక్ కట్ చేసి పోలీసు సిబ్బందితో కలిసి 2026 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. అధికారుల మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తూ, అందరూ ఒకే కుటుంబం అనే భావనను పెంపొందించారు. నిరంతరం కష్టపడే పోలీస్ యంత్రాంగానికి ఈ వేడుక కొత్త ఉత్సాహాన్ని నింపింది. 2026 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని ఎస్పీ ఆకాంక్షించారు. తనిఖీ కార్యక్రమాల్లో కాగజ్‌నగర్ టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్, రూరల్ సీఐ కుమారస్వామి, ఎస్సైలు సుధాకర్, లక్ష్మణ్‌తో పాటు భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ స్వయంగా రోడ్డుపైకి వచ్చి తనిఖీలు నిర్వహించడంతో వాహనదారులు క్రమశిక్షణతో వ్యవహరించారు.

## రైతుల సమస్యలపై మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే వినతి

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

సోయాబీన్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరుతూ ఎమ్మెల్యే రామారావుతో కలిసి వినతి పత్రం అందజేశారు.



## స్నేహం ముసుగులో రూ.5 లక్షలకు కుచ్చుటోపి



**జన్నారం, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన గత ఆరు నెలలుగా వంగల ప్రదీప్‌తో స్నేహితునిగా ఉన్నట్లు నమ్మించి రెండు క్రెడిట్ కార్డులద్వారా ఐదు లక్షల రూపాయలు గంపల సృజన్ అనే వ్యక్తి తనకి ఆర్థిక అవసరాలు ఉన్నాయని చెప్పి నమ్మించి విత్ డ్రా చేసుకున్నాడని కొద్ది రోజులకు గంపల స ృజన్ ని డబ్బులు అడగగా దాటా వేస్తూ వచ్చాడని ఇదిలా ఉండగా కెనడాలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తనతోపాటు మరి కొంతమంది దగ్గర 80,000 రూపాయల చొప్పున తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసాడని గంపల సృజన్ నాయొక్క క్రెడిట్ కార్డుద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకోవడం వలన అట్టి డబ్బులకు ప్రతినెల ఈఎంఐ రూపంలో 50 వేల రూపాయలు కట్టడం నాకు తలకు మించిన భారంగా మారిందని బాధితుడు వాపోయాడు డబ్బులు ఇవ్వమని అడిగితే ఇప్పటివరకు అతను ఒక్కరూపాయి కూడా తిరిగి ఇవ్వలేదు. నేను డబ్బులు తిరిగిఇవ్వమని మర్యాదపూర్వకంగా అడిగినప్పటికీ అతను తప్పించుకుంటూ తిరుగుతూ. తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి నాపై తప్పుడు ఆన్లైన్ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ విషయమై నేను స్థానిక జన్నారం పోలీస్ స్టేషన్లో మరియు ఆన్లైన్ సిటిజన్ పోర్టల్ ద్వారా చీటింగ్ మరియు మోసం పై ఫిర్యాదు నమోదు చేశాను ప్రస్తుతం ఆ వ్యక్తి పరారీలోఉండి దర్యాప్తుకు సహకరించడం లేదని, ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో భావోద్వేగానికి లోనవుతూ తనదగ్గర బ్యాంక్ లావాదేవీల వివరాలు క్రెడిట్ కార్డు విత్ డ్రా ఈఎంఐ స్టేట్మెంట్లు చెల్లింపు రసీదులు, ఫిర్యాదు ఆధారాలు ఉన్నాయని అవసరమైతే మీడియా ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా గంపల సృజన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని పెంపొందించుకోవచ్చు

**దండేపల్లి, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని మండలంలోని దండేపల్లి క్లస్టర్ ఏఈవో మౌనిక అన్నారు. గురువారం ఉదయం దండేపల్లి గ్రామంలో (న్యాచురల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్)పై రైతులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి తెలియజేయడం జరిగింది. వ్యవసాయంలో వేప నూనె అవశ్యకత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుసంఘం సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పంట కొనుగోళ్లలో ప్రభుత్వాల నిర్లక్ష్యం

- అన్నదాతలకు అండగా బీఆర్ఎస్ పోరు
- రైతుల సమస్యలపై దశలవారీ ఆందోళనలు..
- నేడు జాతీయ రహదారిపై నిరసన
- 6న ఆదిలాబాద్ పట్టణ బంద్‌కు పిలుపు..
- మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
రైతుల పంటలను కొనుగోళు చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. ప్రభుత్వాల వైఖరికి నిరసనగా రైతులకు అండగా బీఆర్ఎస్ శుక్రవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు. ఈ మేరకు గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆందోళనల వివరాలను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పంటల కోనుగోళు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య దోరణి అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని రోజులుగా ఆయా మండలాల రైతులు పంటల కొనుగోళ్లు చేయాలని ఆందోళనలు చేసిన ఫలితం లేకుండా పోతుందన్నారు. కొనుగోళ్లు సజావుగా సాగించేందుకు కలెక్టర్ త్రీమెన్ కమిటీ వేశారని, ఆ కమిటీ నిర్ధరించిన పంట మార్కెట్‌కు వచ్చి వెనక్కి పోయిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఇలా అయితే కమిటీ వేయడం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వాల తీరుకు నిరసనగా రైతులకు అండగా శుక్రవారం జైనథ్ మండలం కాప్సి ఎక్స్ రోడ్డు వద్ద రాస్తారోకో కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కొనుగోలుపై స్పష్టత వచ్చే వరకు రోడ్డుపై బైఠాయిస్తామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన కూడా స్టేషన్‌లో నిరసన కొనసాగిస్తామన్నారు. అదే విధంగా శనివారం ఎంపీ, ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి, సోమవారం కలెక్టరేట్ ముట్టడి, మంగళవారం (6న) ఆదిలాబాద్ బంద్‌కు పిలుపు ఇవ్వడం జరుగుతుం దన్నారు. రైతు లేనిదే రాజ్యాం లేదని, ప్రజలు కూడా రైతుల పక్షన బీఆర్ఎస్ చేస్తున్న ఉద్యమాలకు సహకరించాలని కోరారు. మంగళ వారం ఆదిలాబాద్ బంద్ ప్రజలు, వ్యాపారు లు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ పాటించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అజయ్, సాజితోద్దీన్, మెట్టు ప్రహ్లాద్, యూనుస్ అక్బానీ, లింగారెడ్డి, ప్రమోద్ రెడ్డి, గోవర్ధన్, గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొత్త ఏడాదికి స్వాగతం

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు



**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
2026- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు పుస్తకాలు పెన్నులు, బ్లాంకెట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాలను సందర్శించి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం కలిసి రావాలని మొక్కుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు, యువతులు హ్యాపీ న్యూయర్‌ను తెలిపే రంగురంగుల రంగవల్లులు వేశారు. అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు -2026 లకు సంబంధించిన స్టిక్కర్లు, పంప్లెట్స్, బ్యానర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, అధికారులు, తదితరులు కేక్ కట్ చేసి జిల్లా ప్రజలందరికి శుభాకంక్షాలు తెలిపారు. అందరూ సంతోషంగా ఉండాలన్నారు.



# విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి

**నార్నూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉంటుందని నార్నూర్ సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగాసర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి తాను రాజకీయంలోకి అడుగుపెట్టానన్నారు. ప్రజా సేవకు ప్రజలు సర్పంచ్‌గా గెలిపించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని సమస్యలు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



# బదిలీపై వెళ్తున్న ఎంపీఓకు సన్మానం

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న శివకుమార్ దేవాదాయ శాఖకు బదిలీపై వెళ్లారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగాఎంపీడీవో లవ కుమార్ మాట్లాడుతూ ఎంపీడీవోగా మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన శివకుమార్ సేవలు తమ అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఎంతో ఓపికతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననాలు పొందారు అన్నారు. ఇక్కడ పనిచేసినంత కాలం అన్ని మండలాల ప్రజలకు అవసరమైన పనులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరగా పూర్తి చేసే వారని పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పద వులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీఓ శిరీష, యూడిసి ఖజా నాజిమోద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రతా నియమాలను ప్రజలందరు తప్పనిసరిగా పాటించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్‌లను కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నుంచి వాహనదారుల వరకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపునిచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూ దదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ రకాల వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్‌లను



గుర్తించాలని, వాటి నివారణకు ఆర్అండ్‌బీ శాఖ అధికా రుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూల మలుపుల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొన్న కారు.. యువకుడికి తీవ్రగాయాలు

**సారంగాపూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలంలో ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ బుధవారం పనులు ముగించుకుని నిర్మల్ కు తిరిగి వెళ్తుండగా, చించోలి (బి) వద్ద రాంగ్ రూట్లో వచ్చిన కారు వేగంగా వచ్చి ఆయన బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అతన్ని హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చేర్పించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

# యువకులకు క్రికెట్ కిట్ అందజేత

**సారంగాపూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కంకేట గ్రామ సర్పంచ్ సింధుకర్ సాహెబ్ రావు తమ సొంత నిధులతో గురువారం గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్స్, నెట్, సెటిల్ బ్యాట్లును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన సర్పంచ్ సాహెబ్ రావుకు యువకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రంలో గ్రామ ఉప సర్పంచ్ లస్మన్న వార్డు సభ్యులు గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు.



# జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్‌లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాకలెక్టర్‌కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్‌తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









### జాన్సన్ నాయక్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**జన్నారం, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్‌ను తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జన్నారం మండలంలోని చింతలపల్లె గ్రామ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చింతలపల్లి బి ఆర్ఎస్ నాయకులు రాకేష్, మల్లేష్, గట్టు ముజ్జన్న,వాసాల సాయి,గాజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం

**దండేపల్లి, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని తాళ్లపేట్ గ్రామానికి చెందిన దుర్గం చిన్నయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద రూ.16,000 చెక్కు మంజూరు అయింది. గురువారం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కంది సతీష్ కుమార్ ఈ చెక్కును చిన్నయ్యకు అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడాయి కాంతారావు, గోపతి లక్ష్మయ్య, సల్లు భాయ్, మడావి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చైనా మాంజా నివారణకు ప్రత్యేక చర్యలు

## మూడు కేసులు నమోదు - కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ మాంజా) విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో మూడు కేసులు నమోదు కాగా, ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, కాగజ్‌నగర్ పరిధిలో ఒక కేసు నమోదయ్యాయి. ఈ తనిఖీల్లో 104 చైనా మాంజా రీల్స్, 6 ప్యాకెట్లు, 13 చేర్కస్‌లు, రూ. 40,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, పిల్లలు, వాహనదారులకు ప్రమాదంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు.





### టీపీసీసీ చీఫ్‌ను కలిసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ హైదరాబాద్‌లో గురువారం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పార్టీ వ్యూహాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా గణేష్

**జన్నారం, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
పార్టీ కోసం పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు గురువారం ఖానాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కామన్‌పల్లి గ్రామానికి చెందిన గణేష్ కి జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు కార్యకర్తలందరూ పార్టీ కోసం కృషి చేయాలని కేసీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా కృషి చేయాలన్నారు అనంతరం గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారికి మండల పార్టీ నాయకత్వం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేస్తామని గణేష్ తెలిపారు. కార్యక్రమంలో తాజా సర్పంచ్ పేరం శ్రీనివాస్ ముత్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



### అంబరాన్నింటిన న్యూ ఇయర్ సంబురాలు

**బెల్లంపల్లి, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
న్యూ ఇయర్ వేడుకలు వాడవాడలా ఆనందోత్సవాల మధ్య మిన్నంటాయి. నృత్యాలతో కేకులు కట్ చేసి న్యూ ఇయర్ కు స్వాగతం పలికారు. న్యూ ఇయర్ సంబరాల కేరింతలు, విందులు, నృత్యాలతో యువత రెచ్చిపోయారు. బాణాసంచాలు పటాసులు కాల్చి కొత్త సంవత్సరం వేడుకలల్లో యువతీ యువకులు మునిగిపోయారు. న్యూ ఇయర్ వేడుకలు బెల్లంపల్లి పట్టణంలో అంబరాన్నంటాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్‌లో గురువారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కొత్త సంవత్సరం సంబరాల్లో పాల్గొన్నారు. బెల్లంపల్లి బీసీ బాలుర ఆశ్రమ పాఠశాలలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ విద్యార్థుల మధ్య న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులతో న్యూ ఇయర్ సంబరాల్లో పాల్గొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగాబెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో గడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకలు ముగిసే వరకు ప్రధాన కూడాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు రాత్రంతా పోలీసుల పెట్రోలింగ్ ను ముమ్మరం చేశారు. పోలీసుల పటిష్టమైన భద్రత చర్యల వల్ల న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ చూసినా యువకులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్తూ యువతులు వాకిళ్లలో ముగ్గులు వేశారు.

# జన్నారం ఇంచార్జీ ఎమ్మార్వోగా రామ్మోహన్



**జన్నారం, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల తహసీల్దారుగా విశేష సేవలందించిన రాజ మనోహర్ రెడ్డి గత నెల 31న పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
ట్రాఫిక్ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గురువారం జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్‌లు దీపక్ తివారి, డేవిడ్‌లతో కలిసి రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా తొలి రోజు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో ట్రాఫిక్ నియమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు, అధికారులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అధికారి, ఉద్యోగి మోటారు వాహనాల చట్టంలో పొందు పరిచిన రహదారి నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని చెప్పారు. వాహనం నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మనపై మన కుటుంబం ఆధార పడి ఉంటుందని, కుటుంబ సభ్యుల సంతోషం కోసం రహదారి ప్రయాణం సురక్షితంగా చేయాలని తెలిపారు. తోటి రహదారి వినియోగదారులను గౌరవించాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించకుండా అనుసరించాలని తెలిపారు. రహదారి భదరతా మాసోత్సవాలలో ప్రజలకు అవగాహన కల్పించి పాటించేలా చైతన్య పర్చాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# కమిషనరేట్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం



## అరైవ్, అలైవ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీపీ అంబర్ కిశోర్ ఝా

**మంచిర్యాల, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లో రోడ్డు ప్రమా దాలు తగ్గించడమే లక్ష్యంగా కీలక చర్యలు తీసుకోను న్నట్టు రామగుండం సీపీ అంబర్‌కిశోర్ ఝా చెప్పారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో జనవరి1 నుంచి 31వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సంద ర్భంగా రోడ్డు భద్రతపై రూపొందించిన అరైవ్ అలైవ్ ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ ప్రతిఏటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందన్నారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల్లో రోడ్డుభద్రతపై అవగాహన పెరగాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నా యని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిం చని వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులను భాగస్వా మ్యం చేస్తూ అవ గాహన కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రాత్రి సమయంలో రోడ్డుకు ఇరువై పులా వాహనాలు నిలుప కుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. చలికాలంలో ప్రమాదాల నివారణకు వాహనదా రులు భీమ్ హెడ్ లైట్లను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనీల్ కుమార్ పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ

**నిర్మల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

పోలీసులు అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వ హిస్తూ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల సూచించా రు. జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పీ పాల్గొని కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంచారు. గత ఏడాది పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసం, మన్ననలు పొందిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పిలు ఉపేందర్, రాజేష్ మీనా, సాయికిరణ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

**రెబ్బెన, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

నూతనోత్సహంతో పని చేసి ఈ ఆర్థిక సంవత్సరా నికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురు వారం గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లా డుతూ బెల్లం పల్లి ఏరియాలో ఇప్పటి వరకు ఉత్పత్తి, నాణ్యత విష యంలో ముందుందని చెప్పారు. రానున్న 90 రోజు ల్లో 100 శాతం ఉత్పత్తి సాదించేందుకు ఉద్యోగులు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేయాలని పేర్కొన్నా రు. గత ఏడాది నిర్వహించిన స్వచ్ఛ పక్వాడ కార్య క్రమంలో జీఎం కార్యాలయ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శితిరుపతి, నరేందర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# భీం విగ్రహం ఏర్పాటు అభినందనీయం

**బెజ్జూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని అందుగుల గూడ గ్రామ సమీపంలోని ప్రధాన చౌరస్తాలో ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం విగ్రహం ఏర్పాటు కోసం సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోన ప్ప గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి, పూల మాలలు వేసి, శాలువాతో మాజీ ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ కుమ్రం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇది ఆదివాసీ సమాజానికి గర్వకారణమని తెలిపారు. అనంతరం సలుగు పల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

## అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ కమిషనర్ నాగరాజు - జిల్లాలోని యూరియా పంపిణీ కేంద్రాల్లో పరిశీలన



**ఇచ్చోడ, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోఎక్కడా యూరియా కొరత లేదని, ప్రభుత్వం, వ్యవసాయ శాఖ కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటోం దని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కమిషనర్ నాగరాజు రైతాంగానికి వివరించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురు వారం పలు మండలాల్లోని యూరియా పంపిణీ కేంద్రాల్లో ఆయన తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే గుడిహ త్నూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సంద ర్శించి యూరియా పంపిణీపై రైతులతో మాట్లాడారు. యూరి యా యాప్ ద్వారా ఇంటి నుంచే బుకింగ్ సౌకర్యంపై రైతుల కు వివరించారు. అదేవిధంగా ఇచ్చోడ మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న ఎరువుల విక్రయ ప్రక్రి యను జిల్లా, మండల వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్త సాంకేతికతతో ఎరువుల పంపిణీలో జాప్యం తగ్గుతుం దని, రైతులకు పారదర్శకంగా యూరియా అందుతుందని తెలిపారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి యాప్‌పై వారి అభి ప్రాయాలను సేకరించటంతో పాటు, యాప్ వాడకంలో తలెత్తుతున్న సమస్యలపై చర్చించారు. గతంలో యూరియా కొరకు రైతులు ఒక మండలం నుంచి ఇంకో మండలానికి తిరగవలసి వచ్చేదని, ఎక్కడ స్టాక్ ఉందో తెలియక సమయం, ఖర్చు వృదా అయ్యేదని రైతులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి ఉన్నారు.



## పాఠశాల భవన నిర్మాణానికి రూ.30లక్షల విరాళం

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

పుట్టి పెరిగిన ఊరుపై మమకారాన్ని పంచుతూ తాను చదువుకున్న ఊరిలో సొంత 30 లక్షల నిధులతో పాఠ శాల భవన నిర్మాణాన్ని నిర్మించిన ఎన్నారై గందే ప్రదీప్ కుమార్‌ను గ్రామ స్తులు సన్మానం చేశారు. ఉద్యోగ రీత్యా అమెరికాలో స్థిరపడ్డ గందే ప్రదీప్ దంపతులు సొంత స్థలం కొనిచ్చి ఉన్నత పాఠశాల భవన నిర్మాణా న్ని చేపట్టి గంధ భోజన స్మారక ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. అమెరికాలో ఉన్న ఆయన గురువారం సొంత గ్రామానికి వచ్చి పాఠశాలకు వెళ్లగా స్థానిక సర్పంచ్ రవి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ స్తులు ఆయనను ఘనంగా సన్మానం చేశారు.

## హామీ ఇచ్చారు.. నెరవేర్చారు



**లక్షెట్టిపేట, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి ఇచ్చిన హామీని నెరవేర్చి గ్రామ ప్రజల అభినందనలు అందుకున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి రూ. 10 లక్షలు సొంత నిధులు ఇస్తా నని హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం మంచి ర్యాల జిల్లాలో లక్సెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామం లో ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం రూ. 3 లక్షలతో రెండు బోర్లు వేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూరిమిల్ల సౌజన్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చైనా మాంజా తగిలి యువకుడికి గాయాలు

**చెన్నూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

ముఖానికి చైనా మాంజా ధారం తగిలి ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మంచిర్యాల జిల్లా చెన్నూ ర్ మండలంలో చోటు చేసుకుంది. గంగారాం గ్రామా నికి చెందిన మధుకర్ ద్విచక్ర వాహనంపై మంచిర్యాల కు వెళ్తున్నారు. అదే సమయంలో జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద గాలి పటాలు ఎగురవేస్తుండగా చైనా మాంజా అతడి ముఖానికి తాకడంతో పెదవిపై గాయ మైంది. పెదవికి తగిలిన మాంజా మెడకి తగిలి ఉంటే ప్రాణాల మీదకు వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

# రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం



**ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రానుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ సీని యర్ నాయకుడు మహమ్మద్ సల్మాన్ ఖాన్, అఫ్జల్, నసిర్ ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా కోవ లక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వా రానే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేసీ ఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించేం దుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి బీఆర్ఎస్ సత్తాచాటాలని సూచించారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల కోసం పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మె ల్యే కోవలక్ష్మిని సింగరేణి జీఎం, డిడబ్ల్యు ఓ,ఇరిగేషన్ ఈఈ, నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకురాలు సరస్వతి, రాజంపేట సర్పంచ్ పోచ్చయ్య, నాయకులు అలీబిన్ హైమద్, వెంకన్న, శ్రీనివాస్, సిహెచ్ రవి, నిసర్ ,హైమద్, అమర్, జావిద్, పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది
# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి



- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు
- విధులలో ప్రతిభ కనబరిచిన 58కి రివార్డులు

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరం 2026 సందర్భంగాజిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. గురువారం స్థానిక పోలీసు క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ, జిల్లా పోలీసు సిబ్బంది సమక్షంలో వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఆదిలాబాద్ జిల్లా ఎస్పీకి ప్రజలు, అధికారులు పుష్పగుచ్ఛం, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంవత్సర కాలం పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, విజయవంతంగా కొనసాగాలని, ప్రజలకు నిస్వార్థమైన సేవలందిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవలందించాలని సూచించారు. సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒకరు మరింత నూతన ఉత్సాహంతో ఈ సంవత్సరం విధులను నిర్వర్తించాలని సూచించారు. జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎఎస్పీ మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు శ్రీనివాస్, జీవన్ రెడ్డి, పోలీసు కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద, సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, ఎన్ఐబి, స్పెషల్ బ్రాంచ్, ఫింగర్ ప్రింట్, డిసిఆర్బి, ఐటి కోర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం



### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగాజిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివ ృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివ ృద్ధికి సమిష్టిగా క ృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాసర అమ్మవారిని
# దర్శించుకున్న కలెక్టర్

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో భక్తుల కోలాహలం నెలకుంది. నూతన సంవత్సరం అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కొత్త సంవత్సరం అంతా మంచే జరగాలని కోరుతూ తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని మండపాలలో అక్షరాబ్యాస పూజలు జరిపించారు. సరస్వతి, మహాలక్ష్మి మహాకాళి అమ్మ వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

**అమ్మవారి సన్నిధిలో కలెక్టర్ పూజలు**
నూతన సంవత్సరం సందర్భంగా బాసర సరస్వతీ అమ్మవారిని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అమ్మ వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆశీర్వచనమండపంలో వీరికి శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై
# రైతుల ఆనందం

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సర కానుకగా రైతులకు కిసాన్ సమ్మాన్ నిధిని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచిన నేపథ్యంలో మాటేగాంలో బీజేపీ బూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని గాంధీ చౌక్ వద్ద గురువారం బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో రైతులు, నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కిసాన్ సమృద్ధి యోజన కింద రైతులకు ఏటా రూ. 6వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచుతూ ప్రధాని తీసుకున్న నిర్ణయం రైతులకు ఆసరాగా ఉంటుందని, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి కేంద్రం పలు పథకాలు ప్రవేశ పెడుతుందని ఈ సందర్భంగా పలువురు అన్నారు. కిసాన్ సంయోజన కింద డబ్బులు పెంచడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రమేష్, విడిసి అధ్యక్షులు విట్టల్, శ్రీనివాస్, లవన్, రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



**నిర్మల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు -2026 కు సంబంధించి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, జనవరి ఒకటవ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విష్ణు, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఎస్ఓపై తక్షణ చర్యలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఎస్ఓలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి జిల్లాలో కనిపిస్తోందని విమర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు సరైన మెనూ అమలు చేయకపోవడం, నాణ్యమైన పౌష్టికాహారం అందించకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతూ ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. కొంతమంది విద్యార్థులు జ్వరాలు వంటి వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వాంకిడి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ, మానసికంగా మాటల ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో గత నెలలో బాధిత విద్యార్థులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి, సంబంధిత ఎస్ఓను తొలగించాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఆ ఎస్ఓ దురుసుగా ప్రవర్తిస్తూ, విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకే ఆయనపై తక్షణ చర్యలు తీసుకుని బదిలీ చేయాలని డివైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)

కేక్ కటింగ్‌లు, టపాసుల మోతలు, నృత్యాలతో జిలాల్లో బుధవారం అర్ధరాత్రి వరకు నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. గురువారం జనమంతా 2025కు వీడ్కోలు చెప్పుతూ 2026 సంవత్సరానికి స్వాగతాన్ని ఘనంగా తెలియజేశారు. మహిళలను ఆలయాలను సందర్శించి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు మహిళలు, యువతులు హాప్పీ న్యూయర్‌ను తెలిపే రంగురంగుల రంగవల్లులను వేశారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రేను ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చులు అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో డీపీఆర్‌వో సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించడంలో, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచడంలో మీడియా ముఖ్య పాత్ర



పోషిస్తుందని తెలిపారు. ఈ సందఠరేగా పాత్రికేయులకు డీపీఆర్‌వో ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీలను అందజేశారు. అనంతరం కలెక్టర్‌ను మీడియా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నితికా పంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగజ్‌నగర్ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి ఆయా కూడళ్లలో యువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎస్పీ నితికా పంత్ కేక్ కట్ చేశారు. గురువారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు నివాసంలో కాగజ్‌నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసానికి పలువురు కార్యకర్తలు, నాయకులు చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాంకిడి మండలంలో యువవులు కేక్‌లు కట్‌చేసి టపాసులు పేల్చి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. అర్ధరాత్రి దాటాక బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాశులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. గురువారం తెల్లవారు జామున మహిళలు ఇళ్లముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కెరమెరి మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు.



## ముసాయిదా ఓటరు జాబితా విడుదల

నిర్మల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, నిర్మల్ మున్సిపాలిటీకి సంబంధించిన 42 వార్డుల ముసాయిదా ఓటరు జాబితాను గురువారం కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ విడుదల చేశారు. ఈ జాబితా మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. జాబితాలో పేర్లు, చిరునామాలు, వయస్సు వంటి అంశాలలో ఏవైనా తప్పులుంటే, సవరణల కోసం అభ్యంతరాలను కార్యాలయంలో సమర్పించవచ్చన్నారు.

## గోరఖ్ పూర్ ఎక్స్ప్రెస్ బోగీల మధ్య ప్రమాదకరంగా

మంచిర్యాల, జనవరి 1 (ప్రభాత సమాచారం)



రైలుపై రెండు బోగీల మధ్య కూర్చొని ప్రమాదకరంగా ప్రయాణించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణలోని మంచిర్యాల పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గోరఖ్ పూర్ ఎక్స్ప్రెస్ రైలుపై వెళ్తున్న వ్యక్తిని రైల్వే పోలీసులు గుర్తించి కిందికి దించారు. విచారణలో అతడు పొంతన లేని సమా ధానాలు చెప్పాడు. దీంతో విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## ఆదిమ గిరిజన కొలాంల సమస్యను రాష్ట్రపతి దృష్టికి సమస్య తీసుకెళ్తా

ఉట్నూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)



జిల్లాలోని పలు కొలాం గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్రపతి దృష్టికి ళ్లేందుకు త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడప సొనే రావ్ తెలిపారు. గురువారం ఉట్నూర్ మండలంలోని కొలాంగూడలో 16 కోర్ ఏరియా గ్రామాల పటేళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరయ్యాయని కొలాం తెగకు చెందిన లబ్ధిదారులు ఉన్న గుడిసెలను తొలగించుకుని నిర్మాణాలు చేపట్టగా అటవీ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ పీవో, అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇంచార్జీ మంత్రితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సైతం తమ సమస్యను వివరించామన్నారు. సమావేశంలో పీవీటీజీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత్ రావ్, ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్ర రాజు, మాజీ ఉపాధ్యక్షుడు మడావి మాణిక్ రావ్, నాయకులు బాపురావ్, రమేశ్, తుకారాం, టేకం భీంరావ్, వివిధ కొలాం గ్రామాల పటేళ్లు, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో పాస్టర్ బలవన్మరణం

మంచిర్యాల, జనవరి 1 (ప్రభాత సమాచారం)



ఆర్థిక ఇబ్బందులతో ఒకరు బలవన్మరణం చెందిన ఘటన సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ రావు తెలిపిన వివరాల మేరకు సీసీసీలోని సుందరయ్య కాలనీకి చెందిన సుందర గిరి శ్రీధర్(45) స్థానిక హోలి మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాటు షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గతనెల 31 న ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగిరాలేదు. బంగ్లాస్ ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో అతని ద్విచక్ర వాహనం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అపస్మారక స్థితిలో ఉండడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ 31న రాత్రి మృతి చెందాడు. మృతుని కుమారుడు చరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిలా పని చేస్తారని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి లాగా పనిచేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించ డంలో, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వాస్తవాలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, తద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిం చబడతాయని తెలిపారు. ఈ సందఠరేగా పాత్రికేయులకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీలను అందజేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్.పి. నితికపంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, తెలంగాణ తహసిల్దార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారిలోకేశ్వర్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా శాఖ డైరీ, కాల సూచికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, కార్యదర్శి రహీముద్దీన్, తహసిల్దార్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంప్రదాయాలు భావితరాలకు అందించాలి



ఇంద్రవెల్లి, జనవరి 1 (ప్రభాత సమాచారం)

ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జై జంగో జై లింగో జంగామ్ దేవస్థానం పీఠాధిపతి కుమ్ర భగవంత్రావ్ అన్నారు. గురువారం మండలంలోని తుమ్మగూడలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుష్యమాసం ఆదివాసీలకు ఎంతో పవిత్రమైందన్నారు. జంగుబాయి భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తుందని ఆదివాసీల నమ్మకమని, ప్రతిఒక్కరూ జై జం గో జై లింగును ఆరాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సోయం మాన్కు, సర్పంచ్ విజయలక్ష్మి, కొరెంగా యేశ్వంత్రావ్, సురేష్ మహారాజ్, పెందోర్ అర్జున్, మోహపత్రావ్, విషంరావ్, పుర్క బాపురావ్, పెందోర్ పుష్పరాణి, తదితరులు పాల్గొన్నారు.




■ ఒక్క రోజులోనే రూ10.30కోట్లకుపైగా మద్యం విక్రయాలు ■ మూడింతలు పెరిగి రికార్డు
■ చికెన్, మటన్‌దీ అదే దారి ■ నూతన సంవత్సర వేడుకల్లో ఉమ్మడి జిల్లాలో సరికొత్త రికార్డు
■ ఉమ్మడి జిల్లాలో ఆబ్కారీ ఖజానాకు కాసులు కురిపించిన డిసెంబర్ 31
■ పది రోజుల గణాంకాలు తీస్తే మరింత పెరిగే ఛాన్స్ ■ గతేడాది కంటే భారీగా పెరిగిన మద్యం విక్రయాలు

**ఆదిలాబాద్ ప్రతినిధి, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
గత ఏడాది ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలో డిసెంబరు 31న ఒకే రోజు రూ.9.53 కోట్ల మద్యం విక్రయాలు జరుగగా ఈ సంవత్సరం అమాంతంగా పెరిగి రూ.10.30 కోట్ల మద్యం విక్రయాలతో భారీగా ఆదాయం వచ్చింది. ఆదిలాబాద్ డిపో పరిధిలోని నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భైంసా, కాగజ్‌నగర్, ఇచ్చోడ, ఉట్నూర్ సర్కిల్ పరిధిలో భారీగా మద్యం విక్రయాలు జరిగాయి. ఈసారి డిసెంబరు 31 బుధవారం రావడం, చలి తీవ్రత విపరీతంగా ఉండడంతో మద్యం విక్రయాలు జోరు ఊపందుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. లిక్కర్ సేల్స్ భారీగా పెరిగిన బీర్ సేల్స్ కొంత తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. డిసెంబరులో మొత్తం రూ.148 కోట్ల 5లక్షల 3వేల 16.01 మద్యం అమ్మకాలు జరగగా డిసెంబరు 31న ఒకే రోజు.10.30 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. న్యూఇయర్ వేడుకలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు భారీగా మద్యాన్ని నిల్వ చేశారు. రాత్రి 1గంట వరకు వైన్స్, బాషా పులను తెరిచి ఉంచడంతో విక్రయాలు జోరుగా సాగాయి. టార్గెట్‌ల పేరిట అధికారులు కూడా మద్యం విక్రయాలను పెంచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఇక పల్లెల్లోనూ మద్యం విక్రయాలు జోరుగాసాయి.. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైన్‌షాప్‌లతో పాటు బార్లు, రెస్టారెంట్లు, బెల్ట్‌షాపులు మందు బాబులతో రాత్రంతా కిటకిటలాడాయి. తీవ్రమైన చలిలోనూ మందు బాబులు మద్యాన్ని కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. న్యూఇయర్ వేడుకలతో మారుమూల పల్లెల్లోనూ విందు, దావత్లతో మద్యం కిక్కు కనిపించింది. డిసెంబరు 31ను దృష్టిలో ఉంచుకుని లిక్కర్ వ్యాపారులు బెల్ట్‌షాపులకు భారీగా మద్యాన్ని తరలించి విక్రయించారు. అనాధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుల్లోనూ మద్యం విక్రయాల జోరు కనిపించింది. జిల్లా వ్యాప్తంగా 2వేలకుపైగా బెల్ట్‌షాపులు ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 31 న్యూఇయర్ వేడుకల సందర్భంగా మహారాష్ట్ర సరిహద్దుపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించారు. దీంతో అక్రమ మద్యానికి కొంత అడ్డుకట్ట పడింది. అయినా గుట్టు చప్పుడుకాకుండా గ్రామాల్లో మహారాష్ట్ర మద్యం విక్రయాలు జరిగి నట్లు తెలుస్తోంది. పట్టణాల మాదిరిగానే పల్లెల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పా టు చేసి రాత్రంతా మద్యం విక్రయాలను జరిపారు.

**ఎక్సైజ్ శాఖకు కిక్కేకిక్కు...**
డిసెంబరు 31, న్యూఇయర్ వేడుకలతో ఎక్సైజ్ శాఖకు రికార్డుస్థాయిలో ఆదాయం సమకూరింది. గతేడు ఒకేరోజు రూ.9.53 కోట్ల ఆదాయం రాగా, ఈ సారిమాత్రం రూ.10.30 కోట్ల ఆదాయం వచ్చింది. గతేడుతో పోల్చుకుంటే ఈయేడు డిసెంబరు 31 రోజు మద్యం అమ్మకాలతో రూ.77లక్షల ఆదాయం అదనంగా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. లిక్కర్ కేసులు 8,725 అమ్ముడుపోగా, బీర్ కేసులు 7,521 మొత్తం 16,246 కేసుల సేల్స్‌తో రూ.10కోట్ల 30లక్షల 70వేల 52 ఆదాయం వచ్చింది. డిసెంబరు 31న ఉదయం నుంచి మాములుగానే మద్యం అమ్మకాలు జరిగిన రాత్రివేలలో ఒక్కసారిగా మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. న్యూఇయర్ వేడుకల కోసం మందు బాబులు గత రెండుమూడు రోజుల ముందే ప్రత్యేకంగా ప్లాన్ చేసుకున్నారు. దాబాహెూటళ్లు, ఫాంహౌజ్‌లు, రిసార్టులు, రెస్టారెంట్లు మందుబాబులతో కిటకిటలాడాయి. చలితీవ్రతను దృష్టిలో పెట్టుకుని కొంత మంది పగలంతా 31దావతులను నిర్వహించుకున్నారు. గురువారం కూడా హ్యాంగోవర్ నుంచి బయట పడేందుకు మళ్లీ మద్యాన్ని భారీగా కొనుగోలు చేశారు.

**దఢపుట్టించిన డ్రంక్ అండ్ డ్రైవ్.. 211 కేసులు నమోదు...**
డిసెంబర్ 31 సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 30 డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. రాత్రంతా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 211 మందిపై కేసులు నమోదు చేశారు. ఇచ్చోడ మండల కేంద్ర స మీపంలో ఓ దాబా హెూటల్ నిర్వాహకుడు అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తుండగా పట్టుకుని కేసునమోదు చేశారు. అర్థరాత్రి 12.30 వరకు న్యూఇయర్ వేడుకలను నిర్వహించుకునేందుకు జిల్లా పోలీసులు అనుమతించారు. ఆ తర్వాత రోడ్లపైకి వచ్చి హంగామా చేసిన మందుబాబులను పట్టుకున్నారు. 211 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. మునుపెన్నడు లేని విధంగా ఈసారి భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఎస్పీ అఖిలమహాజన్ అర్ధరాత్రి వరకు జిల్లాకేంద్రంలోని ప్రధాన కూడళ్లలో అకస్మీకంగా తనిఖీలు చేశారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలు, ముందస్తు జాగ్రత్తలను పరిశీలించారు.

# ఆర్జీయూకేటీలో ఐఐఈడీ సెల్

**వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవవర్మ**

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బాసర ఆర్జీయూకేటీలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ (ఐఐఈడీ) సెల్‌ను గురువారం గవర్నర్ జిష్ణు దేవవర్మ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. వీసీ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్‌ఓ డాక్టర్ మురళీదర్శన్ పర్యవేక్షణలో ఈ కేంద్రాన్ని అత్యున్నత ప్రమాణాలతో రూపొందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థి కేవలం చదువులకే పరిమితం కాకుండా తమ వినూత్న ఆలోచనలకు ప్రాణంపోసి నమూనాలను తయారు



చేసుకునేందుకు ఈసెల్ ఒక అద్భుతమైన వేదికగా నిలవనుందన్నారు. ఈ ఇంక్యుబేషన్ సెల్ మరింత విస్త రించాలని, దీని ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాల న్నారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ 'స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా రైజింగ్ తెలంగాణ 2047' స్ఫూర్తితో సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓఎస్‌ఓ ప్రొఫెసర్ మురళీదర్శన్ మాట్లాడుతూ ఇలాంటి వ్యవస్థాపనల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెల్ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, డీన్‌లు ఎస్.విఠల్, కె.మహేశ్, ఎస్.శేఖర్, జి.నాగరాజు, రాహుల్, దిల్ బహార్, దేవరాజు, మధుసూదన్, రాజేశ్వర్, అరుణజ్యోతి, సిస్టమ్స్ అండ్ నెట్‌వర్కింగ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బాసరకు కేంద్రీయ విశ్వవిద్యాలయం కావాలి

**ముథోల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
చదువులకు కొలువైన శ్రీజ్ఞాన సరస్వతి బాసరలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరుతూ గురువారం ముథోల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాయల శంకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించారు. హైదరాబాదులో కిషన్ రెడ్డి నివాసంలో మంత్రి కలిసిన ఎమ్మెల్యేలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రికి విన్నవించారు.

## ఆదిలాబాద్ పట్టణ ఓటర్లు 1,43,773

**ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల లెక్క తేలింది. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా మూడు రోజులుగా మున్సిపల్ అధికారులు ఓటరు జాబితా రూపకల్పనపై కసరత్తు చేశారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా సిద్ధం చేసిన ముసాయిదా ఓటర్ల జాబి తాను గురువారం రాత్రి విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులుండగా 1,43,773 మంది ఓటర్లున్నట్లు తేల్చారు. ఇందులో పురుషులు 69,869 మంది కాగా, మహిళలు 73,898 మంది ఉన్నారు. ఇతరులు ఆరుగురున్నారు. అయితే పురుషుల కంటే మహిళా ఓటర్లే 4,029 మంది ఎక్కువగా ఉన్నారు. ఇక 16వ వార్డులో అత్యధికంగా 3,953 మంది ఓటర్లుండగా అత్పలంగా 37వ వార్డులో 2,085 మంది ఓటర్లున్నట్లు అధికారులు వెల్ల డించారు. ఈ జాబితాపై ఈ నెల 5వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. మున్సిపాలిటీలో, 6నకలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల రాస్తారోకో**

**దండేపల్లి, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన సుధాకర్ ఇంటి సమీపంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన ఉదయ్, సిద్దు, సాయి చలిమంటలు కాగుతుండగా గ్రామానికి చెందిన రమ్య అనే మహిళ వారితో గొడవపడింది. దీంతో అక్కడున్న సుధాకర్ వారిని సముదాయించి ఇంటికి పంపించాడు. కాగా మహిళ జరిగిన గొడవను మనుసులో పెట్టుకుని గురువారం తెల్లవారుజామున రాకేష్, పవన్, నితిన్‌ను వెంటబెట్టుకుని కారులో మార ణాయుధాలతో ఉదయ్ ఇంటికి వచ్చి అతనిపై దాడి చేశారు. అడ్డుకోబోయిన అతని తండ్రి సుధాకర్ తలకు గాయమైంది. అనంతరం సిద్దు ఇల్లు చూపించాలని ఉదయ్‌ని కారులో ఎక్కించుకుని వెళ్లారు. అక్కడ అతని ఇంటి తలుపులు, బీరువా ధ్వంసం చేసి వెళ్లారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌ఖు వెళ్లి గొడవ గురించి పోలీసులకు వివరించారు. తమపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట రాస్తారోకో చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోకి దూసుకెళ్లగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టారు. ఉదయ్ తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురిపై కేసు దర్యాప్తు జరుపు తున్నట్లు ఎస్సై తహసీనొద్దీన్ వెల్లడించారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**బోథ్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## ఆదివాసీ ఎరుకలపై ప్రభుత్వం చిన్నచూపు

**నెన్నెల, జనవరి 1 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ ఎరుకలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు అన్నారు. గురువారం గంగారంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతంలో నివసిస్తున్న ఎరుకల కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వడ్డీ లేని రుణాలు అందించాలని, నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, ప్రతీ నియోజకవర్గంలో కమ్యూనిటీహాల్ నిర్మించాలని, ఉద్యోగాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్యాల సంతోష్, దుగ్యాల రాము, సుదర్శన్, రాజపాల్, పోసు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో 'ఫంకీ బ్యూటీ' హవా..



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో వస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. అంతకుముందు తెలుగులో శ్రీవిష్ణు తో అల్లూరి సినిమా చేసిన ఈ అమ్మడు ఆ టైంలో సరిగా రిజిస్టర్ అవ్వలేదు కానీ డ్రాగన్ సినిమాలో అమ్మడి యాక్టింగ్ గ్లామర్ చూసి తెలుగు యువత కూడా ఫిదా అయ్యారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కయదుకి విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఐతే తెలుగులో మళ్లీ విశ్వక్ సినిమాతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు.ఫంకీ సినిమాలో విశ్వక్ తో జత కడుతున్న కయదు లోహర్ ఈ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని తన టాలెంట్ తో మెప్పించాలని చూస్తుంది. ఐతే ఫంకీ సినిమా రిలీజ్ కాకముందే కయదు లోహర్ కి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలకు అమ్మడు సైన్ చేసిందట. త్వరలోనే ఆ సినిమాల అనౌన్స్ మెంట్ వస్తాయని తెలుస్తుంది. ఫంకీ లో నిర్మాత కూతురిగా తన తండ్రి డబ్బుని ఆదా చేయాలనే పాత్రలో నటిస్తుంది కయదు లోహర్.ఈ సినిమాలో ఆమె రోల్ మరోసారి తెలుగు ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేస్తుందని అంటున్నారు. విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో ఫిబ్రవరి వాలెంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అమ్మడు. చాలా తక్కువ మందికి గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా మార్కులు పడతాయి. డ్రాగన్ లో తన రోల్ తో అటు యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే తన గ్లామర్ తో ఆకట్టుకుంది కయదు. అందుకే అమ్మడికి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు వస్తున్నాయి.ఎలాగు విశ్వక్ సినిమా తర్వాత తెలుగులో అమ్మడు బిజీ అవ్వడం గ్యారెంటీ అని తెలుస్తుంది. యువ హీరోలు కూడా కయదు తో జత కట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువ డిస్కషన్ జరిగిన హీరోయిన్ గా కయదు లోహర్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. తప్పకుండా అమ్మడికి తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినాఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.విశ్వక్ సినిమాలో హీరోయిన్స్ కి బలమైన పాత్రలు పడతాయి. అనుదీప్ సినిమా కాబట్టి ఫంకీ సినిమాలో కయదు పాత్ర కచ్చితంగా ఆడియన్స్ కి ఇంప్రెస్ చేస్తుందని అనిపిస్తుంది. అల్లూరి తర్వాత డ్రాగన్ తో హిట్ కొట్టి మళ్లీ ఫంకీతో రీ ఎంట్రీ ఇస్తున్న కయదుకి ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. సినిమాలే కాదు కయదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కూడా సూపర్ హైప్ తెచ్చుకుంటున్నాయి. డ్రాగన్ లాంటి హిట్ తెలుగులో కూడా పడితే మాత్రం కయదుని ఆపడం ఎవరి వల్లా కాదనేలా పరిస్థితి ఉంటుంది.



# సంక్రాంతికి వస్తున్నాం!

"సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించేమా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం" అన్నారు కథానాయకుడు నవీన్ పొలిశెట్టి. ఆయన.. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో 'రాజు గారి పెళ్లి రిసెప్షన్' పేరుతో ఓ వేడుకని నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. "వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది" అన్నారు. "ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా" అంది నటి మీనాక్షి చౌదరి.

# రూట్ మార్చిన షారుఖ్..




బాలీవుడ్ లో షారుక్ ఖాన్ నటిస్తున్న చిత్రం కింగ్. భారీ యాక్షన్ సీక్వెన్స్ లతోపాటు ఎమోషనల్ డ్రామాగా సాగబోయే చిత్రంలో షారుక్ ఖాన్ కూతురు సుహానా ఖాన్ కూడా ఈ సినిమాతో తొలిసారి థియేట్రికల్ డెబ్యూ ఇవ్వనుంది.పఠాన్ బ్లాక్ బస్టర్ వంటి చిత్రాల తర్వాత ఆనంద్ సిద్ధార్థతో షారుక్ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు మరింత పెరిగిపోయాయి. అయితే ఇప్పుడు ఈ అంచనాలు ఇటు సౌత్ లో కూడా పెరగడానికి కారణం ఆయన చేస్తున్న పాత్ర. అసలు విషయంలోకి వెళ్తే షారుక్ ఖాన్ ఈ సినిమాలో గత 20 ఏళ్ల క్రితం మహేష్ బాబు నటించిన అతడు సినిమాలోని పాత్రను పోలి ఉంటుందనే వార్త ఇప్పుడు టాలీవుడ్ లో ఆసక్తికరంగా మారింది.అసలు విషయంలోకి వెళ్తే.. మహేష్ బాబు 2005లో చేసిన చిత్రం అతడు. ఇందులో ప్రొఫెషనల్ కిల్లర్ గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పాత్ర ఆయన సినీ కెరియర్ లోనే మైలురాయిగా నిలిచింది. అలాంటి పాత్రలో ఇప్పుడు షారుక్ ఖాన్ తన కింగ్ సినిమాలో పోషించనున్నట్లు సమాచారం. అయితే కథ పూర్తిగా భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికైతే బాలీవుడ్ సినిమాల నుండి తన రూట్ ను మార్చుకొని.. ఇటు సౌత్ సినిమాలపై మక్కువ పెంచుకుంటున్నారు షారుక్ ఖాన్. అందులో భాగంగానే సౌత్ సినిమాలలో నటించడమే కాకుండా సౌత్ సినిమాల పాత్రలను కూడా ఇప్పుడు రీమేక్ చేసి సక్సెస్ కొట్టాలని భావిస్తున్నారు . మరి ఆయన మార్చుకున్న ఈ రూట్ ఆయనకు ఏ విధంగా విజయాన్ని అందిస్తుందో చూడాలి.




# మోడ్రన్ గంగ

'కేజీఎఫ్' విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు. నయనతార ఈ చిత్రంలో గంగ అనే శక్తిమంతమైన పాత్రలో అలరించనుంది. ఈ విషయాన్ని బుధవారం అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. నయన్ అందులో మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకుని స్టైలిష్‌గా నడిచొస్తూ కనిపించింది. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు నయన్‌ని ఇప్పటి వరకు చూడనటువంటి విభిన్నమైన పాత్రలో చూడబోతున్నారు. నిజాయతీతో పాటు భావోద్వేగాలు నిండిన లోతైన పాత్రగా ఆమె చేసిన గంగ పాత్ర కనిపిస్తుంది" అన్నారు. ఇక ఈ సినిమాలో నదియాగా కియారా, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ కనిపించనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# పవర్ స్టార్ న్యూయర్ గిఫ్ట్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి గత ఏడాది రెండు సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. మరి ఆ చిత్రాల తర్వాత తన నుంచి రాబోతున్న మరో చిత్రమే ఉస్తాద్ భగత్ సింగ్. ఇక ఇది కాకుండా తన లైనప్ లో ఓజి 2 కూడా ఉంది. అయితే ఇదీ కాకుండా ఎంతో కాలం నుంచి హోల్డ్ లో ఉన్న మరో సాలిడ్ ప్రాజెక్ట్ కూడా ఉంది. అది దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్ లో ఎప్పుడో అనౌన్స్ చేసిన సినిమా.మరి ఫైనల్ గా ఈ క్రేజీ ప్రాజెక్ట్ తాలూకా సాలిడ్ అప్డేట్ ని మేకర్స్ నేడు కొత్త సంవత్సరం కానుకగా అందించారు. సురేందర్ రెడ్డికి మెగా హీరోస్ కి మంచి ట్రాక్ రికార్డు ఉంది. రేస్ గుర్రం, ధృవ అలాగే సైరా నరసింహా రెడ్డి లాంటి సాలిడ్ హిట్స్ తాను అందించగా ఈ సినిమాల తర్వాత పవన్ కళ్యాణ్ తో తాను పని చేసే ఛాన్స్ అందుకున్నారు. అందుకే ఈ కలయికపై మంచి హైప్ ఉంది. మరి మేకర్స్ ఎలాంటి సినిమాతో వస్తారో చూడాలి. ఇక ఈ సినిమాకి వక్కంతం వంశీ కథ అందిస్తుండగా రామ్ తాళ్లూరి నిర్మాణం వహిస్తున్నారు.




# రైతుభరోసాపై ఆశలు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

యాసంగి సీజన్ ఆరంభం కావడంతో రైతు భరోసా కింద ప్రభుత్వం అందజేసే పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. అతివృష్టి దెబ్బకు వానా కాలం పంటను కోల్పోయి కన్నీటి పర్యం తమైన అన్నదాతలు ఇపుప్పడు కోటి ఆశలతో యాసంగి సాగుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే నారుమళ్లు పోసి దుక్కులు దున్ని నాట్లకు ఉపక్రమించారు. కానా పెట్టుబడి (రైతు భరోసా) కోసం రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తు న్నారు. జిల్లాలో యాసంగి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నా ప్రభుత్వం నుంచి అందాల్సిన పెట్టుబడి సాయం మాత్రం ఇంకా అందలేదు. విత్తనాలు, ఎరువులు, దుక్కి చేసేందుకు, కూలీల ఖర్చు కోసం ఈ సాయం ఎంతో ఆసరాగా ఉంటుందని భావించిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసాను సంక్రాంతికి అందించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే యాసంగి పనులు మొదలవ్వగా వచ్చే నెలలో సాగు ముమ్మరం కానుండడంతో రైతులకు సరైన సమయంలో సాగు ఖర్చులకు ఉపయోగపడేలా ఉండేందుకు సంక్రాంతి కానుకగా అందించేందుకు ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా సుమారు 3.36లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 1,లక్షా 43వేలకు పైగా రైతులు ఉన్నారు. ఇందుకు తగ్గట్టుగా అన్ని మండలాల్లో విత్తనాలు, ఎరువులు సరిపడా నిల్వలు ఉంచామని అధికారులు చెబుతున్నారు. కాగా గత వానాకాలం సీజన్‌లో రైతుల కు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.6వేల చొప్పున అందించింది. గత యాసంగి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సీజన్‌కు ఎకరాకు ఏడున్నర వేలు ఇవ్వాల్సి ఉండగా నిధులు లేమితో పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.6వేలు మాత్రమే అందిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు విడతల్లో ఎకరాకు రూ.5వే ల చొప్పున అందించింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు విడతల్లో రూ.15వేలు ఇస్తామని హామీ ఇవ్వగా కేవలం రెండు సీజన్లకు రూ.12వేలు మాత్రమే చెల్లిస్తోంది. అయితే యాసంగి సీజన్ ప్రారంభమైనా ఇప్పటికి భరోసాపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

**పెరుగుతున్న పెట్టుబడులు..**

ఏటా పంట పెట్టుబడి ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. అధిక దిగుబడుల ఆశతో హైబ్రీడ్ విత్తనాల కోసం రైతులు భారీగా ఖర్చు చేస్తున్నారు. దుక్కులు దున్నడం, రసాయన ఎరువులు, కలుపు మందులు, పురుగు మందులు, నాట్లు ఇలా అన్ని కలిపి ఎకరానికి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఖర్చు అవుతోంది. ప్రైవేటు వ్యాపారులు ఆశ్రయించకుండా ప్రభుత్వ సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పినా నిధులు సర్దుబాటు కారణంగా దానిని రూ.12వేలకే పరిమితం చేసింది. వానాకాలంలో దశలవారీగా అందరికి సాయం అందించినా, ప్రస్తుత యాసంగిలో మాత్రం ఇంకా నిధుల జాడలేదు. వానాకాలం నష్టాల నుంచి కోలుకోవాలంటే రైతు భరోసా ఇస్తేనే కొంత మెరుగుపడే అవకాశం ఉంటుందని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

**సాగులో ఉన్న భూములకేనా....**

రైతు భరోసాపై ఇటీవల వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో వ్యవసాయేతర భూములు, సాగులో లేని భూమి రైతులు కూడా రైతు భరోసా పొందుతున్నారని, దీంతో కేవలం సాగు చేసే భూములకు, సాగుకు అవసరమైన యోగ్యత ఉన్న భూములకు రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూముల జాభితాలో లేని కొండలు, గుట్టలు, బీడు భూములు, స్థిరాస్తి వెంచర్లు ఉండటంతో అట్టి భూములకు రైతుభరోసా నుంచి మినహాయించాలని నిర?యం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై గతంలో వ్యవసాయరంగ నిపుణుల నుంచి అభిప్రా యాలు కూడా సేకరించింది. దీంతో మొత్తానికి సాగులో ఉండి పంటలు సాగు చేస్తున్న భూములకు మాత్రమే భరోసా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోం ది. ఈ నెల 29నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతుభరోసాపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో రైతు భరోసా పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శాటిలైట్ సర్వే ద్వారా సాగులో ఉన్న భూములను గుర్తించి పంటలు పండిస్తున్న వారికే భరోసా కల్పిస్తా మని మంత్రి చెప్పడంతో రైతు భరోసా మరింత ఆలస్య మయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నిర్మల్ కవికి గవర్నర్ ప్రశంస

**నిర్మల్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సాహితి ఖిల్లాగా పేరు గాంచింది. తాజాగా జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి, రచయిత వకుళాభరణం రామ్ నరేశ్ కుమార్ సాహితీ కళకు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రశంస దక్కింది. భైంసాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామ్ నరేశ్ కుమార్ 'వినరా భారతీయ వీరచరిత్ర.. పేరిట మరుగునపడిన భారత దేశ చారిత్రక వీరుల కథాంశాలను శతకపద్యరూపక పుస్తకంగా తీర్చిదిద్దారు. ఈ శతకాన్ని వందేమాతరం 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం రాజభవన్‌లో గవర్నర్‌కు అందించారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే



మంచి పుస్తకాన్ని సాహితీ విపణిలోకి తెచ్చారని గవర్నర్ ప్రశంసించారు. మరుగున పడిన 108 మంది వీరుల చరిత్రలతో పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. విదేశీముష్కరుల దాడులను ఎదుర్కొని దేశాన్ని కాపాడిన వీరుల చరిత్రలు నేటితరానికి చెప్పాలని ఆయన సూచించారు.

### బాధ్యతలు స్వీకరించిన జిల్లా

# సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

**ఆదిలాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమితులైన ఎల్.ప్రభాకర్ గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన ఎం.రాజేందర్‌ను ఖమ్మం జిల్లాకు బదిలీ చేసిన ప్రభుత్వం ఆ స్థానంలో కరీంగనర్‌లో ఏడీగా పనిచేస్తున్న ప్రభాకర్‌ను జిల్లాకు నియమించింది. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను బదిలీపై వెళ్తున్న రాజేందర్, కార్యాలయ ఉద్యోగులు తిరుమల్ రెడ్డి, జైరాం, రాజు, గోవిందావు తదితరులు ఘనంగా సన్మానించారు.

# కేటీఆర్‌ను కలిసి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్

**కుభీర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కుభీర్ మండల నాయకులు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కుభీర్ సహకార సంఘం తాజా మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ముధోల్ నియోజక వర్గ నాయకులు ఉన్నారు.

### పిల్లలను పనిలో

# పెట్టుకుంటే చర్యలు

### కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నితికా పంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్- 12 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా వ్యాప్తంగా హెూటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాంలు, షాపింగ్ మాల్స్, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. గుర్తించిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించి, కౌన్సిలింగ్ అందించాలన్నారు. అనాథ పిల్లలను కేర్ హోంలకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బాలకార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100, 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. నిషేధిత చైనా మాంజా (నైలాన్ మాంజా) విక్రయాలు, వినియోగంపై దృష్టి సారించామని ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటీవల సోదాలు నిర్వహించి ఆసిఫాబాద్ పరిధిలో రెండు, కాగజ్‌నగర్ పరిధిలో ఒక కేసు నమోదు చేశామని తెలిపారు. 104 మాంజా రీల్స్, 6 ప్యాకెట్ల చైనా మాంజా, 13 చార్కలతో పాటు రూ.40,400 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

### పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల

# దరఖాస్తు గడువు పొడిగింపు

**మంచిర్యాల, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ ప్రకటన ప్రకారం, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువును మార్చి 31 వరకు పొడిగించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకుని, ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు.

### ఉద్యోగులకు ప్రమోషన్

# ఆర్డర్లు అందజేత

**శ్రీరాంపూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

ప్రమోషన్‌లతో మరింత బాధ్యత పెరుగుతుందని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. జీఎం కార్యాలయంలో, ఆర్కే-7 గనిపై గురువారం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్‌లు (ఎస్ఎల్పీ) పొందిన ఉద్యోగులకు ఆయన ఆర్డర్ కాపీలను అందించారు. శ్రీరాంపూర్‌లో జనవరి 1 నుంచి 354మంది కార్మికులకు ఎస్ఎల్పీ ఆర్డర్ కాపీలు అందించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచీ సెక్రెటరీ ఎస్కే బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ఆనందకుమార్ పాల్గొన్నారు. ఆర్కే-7 గనిపై ఏజెంట్ కుర్మ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి, సంక్షేమ అధికారి సంతన్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియా కాసిపేట-1, కాసిపేట-2 గనులపై గురువారం ఉద్యోగులకు పదోన్నతి పత్రాలను అధికారులు, కార్మిక సంఘాల నాయకులు అందించారు. కాసిపేట-1 గనిపై 30మంది ఉద్యోగులకు, కాసిపేట-2 గనిపై 13 మందికి ఎస్ఎల్పీ ప్రమోషన్‌లు అందించారు.

# విద్యుదాఘాతంతో యువకుడి మృతి

**చెన్నూర్, జనవరి 1 (ప్రభాత సమాచారం)**

మొక్కులు చెల్లించుకోవడానికి సంతోషంగా వచ్చిన ఓ యువకుడు విద్యుదాఘాతంతో మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం దర్గాలో చోటు చేసుకుంది. ఎస్సై తమాషారెడ్డి కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని లైనడ్డకు చెందిన ఎంఏ.మజీద్ (32), స్నేహితుడు మహమ్మద్ సమీరుద్దీన్‌తో పాటు మరి కొంతమంది ముస్లింలు కాళేశ్వరంలోని మజీదపల్లి దర్గా వద్ద మహ్మద్ షా వలీ జన్మదిన వేడుకల్లో (సందల్) పాల్గొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో దర్గా వద్ద జెండా ఎక్కించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇనుప పైపునకు జెండాను బిగించి పైకి ఎత్తుతున్న సమయంలో పైన ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో ఆ పైపును పట్టుకున్న మజీద్, మహమ్మద్ సమీరుద్దీన్‌కు విద్యుత్ సరఫరా





కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. వారిని వెంటనే మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఎం.ఏ.మజీద్ చికిత్స పొందుతూ మృ తిచెందాడు. సమీరుద్దీన్‌ను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. మృతుడికి కుమారుడు ఉన్నాడు. మృతుడి సోదరుడు మీర్జా అహ్మద్ అలీ బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మాదిగలు రాజకీయంగా ఎదగాలి

**ఆదిలాబాద్ :** మాదిగలు రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నాయకులు రమేశ్, ఆడెల్లు, అన్నెల లక్ష్మణ్, అగ్గిమల్ల గణేష్‌లు అన్నారు. రాజకీయాలు చేయకుంటే మాదిగలు ఉన్నతీకరించబడరని పేర్కొ న్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నగేశ్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గట్టయ్య పాల్గొన్నారు.

